అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
శుక్రవారం 22, నవంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :246 | పేజీలు :05

మంత్రి వీడియోకాల్ వైరల్

- వివాదానికి దారి తీసిన కొండా మనుమరాలి బర్త్ డే పార్టీ
- అది రేవ్ పార్టీ కాదు.. ఫ్యామిలీ పార్టీ..
- సురేఖ కూతురు సుశ్మిత పటేల్ క్లారిటీ

03

బీఆర్ఎస్‌కు షాక్..

- ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై హైకోర్టు కీలక తీర్పు
- స్పీకర్ నిర్ణయమే ఫైనల్ అంటూ వ్యాఖ్య..
- సింగిల్ బెంచ్ తీర్పును కొట్టివేసిన ధర్మాసనం

02

నయా లుక్

వరంగల్, హన్మకొండ, కాజీపేటకు కొత్త ప్రాజెక్టులు

- వేల కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పనులు..
- అధునాతన హంగులతో మారుతున్న గ్రేటర్ రూపురేఖలు

చారిత్రక ఓరుగల్లు నయా లుక్ సంతరించుకుంటోంది. అధునాతన హంగులతో మహానగరం విశ్వనగరంగా అవతరించబోతోంది. వేల కోట్ల నిధులు, సరికొత్త ప్రాజెక్టులతో గ్రేటర్ వరంగల్ రూపురేఖలు సమూలంగా మారబోతున్నాయి. దేశంలోనే పెద్దదిగా చెబుతున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్‌పార్క్, ఢిల్లీ ఎయిమ్స్ తరహాలో నిర్మితమతున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, అధునాతన హంగులతో రూపుదిద్దుకోబోతున్న మామునూరు ఎయిర్‌పోర్టు, రవీంద్రభారతి తరహాలో కొలువుదీరిన కాళోజీ కళాక్షేత్రం ఓరుగల్లుకు మణిహారంలా నిలుస్తున్నాయి. మాస్టర్‌ప్లాన్-2041, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్ పనులు పూర్తయితే త్రినగరి కొత్త శోభను సంతరించుకోనున్నది. మరోపక్క కాజీపేటలో పీవోహెచ్, కోచ్ ఫ్యాక్టరీకి తోడు తాజాగా రైల్వే డివిజన్ ఏర్పాటు కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరాలజల్లు కురిపిస్తుండటంతో వరంగల్, హన్మకొండ, కాజీపేట ప్రాంతాలు రాజధానితో పోటీపడుతూ అభివృద్ధిలో దూసుకుపోవడం ఖాయంగా కనిపిస్తోంది. వేలాది మందికి పత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. మెట్రోపాలిటన్ నగరంగా వరంగల్ రూపుదాల్చుతుండటంతో నగర, జిల్లావాసుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

- అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి

02

- విశ్వనగరంగా అవతరిస్తున్న మహానగరం !

* వేల మందికి ఉపాధి అవకాశాలు
* నగర, జిల్లావాసుల హర్షాతిరేకాలు

సింగరేణి భూమి అన్యాక్రాంతం

- మొక్కుబడిగా అధికారుల నోటీసులు
- హద్దులు పాతి చేతులు దులుపుకుంటున్న వైనం
- ఆక్రమిత భూముల్లో దర్జాగా భవనాలు
- ఆఫీసర్ల తీరుపై కార్మికవర్గంలో అనుమానాలు

03

నిరుపేదలు ఎవరైనా జీవనోపాధి కోసం రోడ్డు పక్కన చిన్నపాటి డబ్బా పెట్టుకుంటేనే ఆగమేఘాల మీద వచ్చి తమ ప్రతాపం చూపే సింగరేణి అధికారులు, సిబ్బంది అదే సింగరేణి భూమిని ఆక్రమించి దర్జాగా భవనాలు నిర్మించుకుంటే మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండం అనుమానాలకు తావిస్తోంది. తూతూమంత్రంగా హద్దు రాళ్ళు పాతి, ఆక్రమణదారులకు మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కబ్జాదారులు సింగరేణి భూమిని ఆక్రమించడమేగాక అందులో భవనాలు నిర్మించడం గమనార్హం. వీరిపై సింగరేణి అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంపై కార్మికవర్గంలో సర్వత్రా చర్చ జరుగుతోంది.

– అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి

అడవిలో అలజడి

- ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో భారీ ఎన్ కౌంటర్
- 10 మంది మావోయిస్టులు మృతి
- నక్సలైట్లకు మరో ఎదురు దెబ్బ
- పలు ఆయుధాలు స్వాధీనం

02

మావోయిస్టులకు మరో భారీ దెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టుల మరణించారు. ఒడిషా సరిహద్దు నుంచి శబరి నది దాటి రాష్ట్రంలోకి వస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే సుక్మా జిల్లాలోని కుంటా- బెజ్జీ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్న ప్రాంతాన్ని డీఆర్‌జీ బలగాలు గుర్తించి చుట్టుముట్టాయి. దీంతో మావోయిస్టులు బలగాలపై కాల్పులు జరిపారు.

–అక్షరదర్బార్, ఛత్తీస్‌గఢ్

ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరి హత్య

- గొడ్డళ్లతో నరికి చంపిన మావోయిస్టులు
- మృతుల్లో ఒకరు పంచాయతీ కార్యదర్శి
- ములుగు జిల్లా పెనుగోలులో ఘటన
- వాజేడు మావోయిస్టు కమిటీ శాంత పేరుతో లేఖ

04

శుక్రవారం
22.11.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



నయా లుక్..!

- వరంగల్, హన్మకొండ, కాజీపేటకు కొత్త ప్రాజెక్టులు
- వేల కోట్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి పనులు..
- అధునాతన హంగులతో మారుతున్న గ్రేటర్ రూపురేఖలు
- విశ్వ నగరంగా అవతరిస్తున్న మహానగరం
- వేల మందికి ఉపాధి అవకాశాలు..
- నగర, జిల్లావాసుల హర్షాతిరేకాలు

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి: చారిత్రక ఓరుగల్లు నయా లుక్ సంతరించుకుంటోంది. అధునాతన హంగులతో మహానగరం విశ్వనగరంగా అవతరించబోతోంది. వేల కోట్ల నిధులు, సరికొత్త ప్రాజెక్టులతో గ్రేటర్ వరంగల్ రూపురేఖలు సమూలంగా మారబోతున్నాయి. దేశంలోనే పెద్దదిగా చెబుతున్న కాకతీయ మెగా టెక్స్‌టైల్‌పార్క్, ఢిల్లీ ఎయిమ్స్ తరహాలో నిర్మితమతున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, అధునాతన హంగులతో రూపుదిద్దుకోబోతున్న మామునూరు ఎయిర్‌పోర్టు, రవీంద్రభారతి తరహాలో కొలువుదీరిన కాళోజీ కళాక్షేత్రం ఓరుగల్లుకు మణిహారంలా నిలుస్తున్నాయి. మాస్టర్‌ప్లాన్–2041, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్ పనులు పూర్తయితే త్రినగరి కొత్త శోభను సంతరించుకోనున్నది. మరోపక్క కాజీపేటలో పీవోహెచ్, కోచ్ ఫ్యాక్టరీకి తోడు తాజాగా రైల్వే డివిజన్ ఏర్పాటు కానుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరాల జల్లు కురిపిస్తుండటంతో వరంగల్, హన్మకొండ, కాజీపేట ప్రాంతాలు రాజధానితో పోటీపడుతూ అభివృద్దిలో దూసుకుపోవడం ఖాయంగా కనిపిస్తోంది. వేలాది మందికి పత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు దక్కనున్నాయి. మెట్రోపాలిటన్ నగరంగా వరంగల్ రూపుదాల్చుతుండటంతో నగర, జిల్లావాసుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.

కాజీపేటకు వరాలు..

ఇంతకాలం నిరాదరణకు గురైన కాజీపేట రైల్వే జంక్షన్ కొత్త సొబగులు అద్దుకుంటోంది. పీవోహెచ్, కోచ్ ఫ్యాక్టరీతోపాటు తాజాగా రైల్వే డివిజన్ ఏర్పాటు నిర్ణయంతో జంక్షన్ రూపురేఖలు మారబోతున్నాయి. 2013లో కాజీపేటకు రూ. 523 కోట్లతో పీఓహెచ్ మంజూరు కాగా కాజీపేట సమీపంలోని అయోధ్యపురంలో దాదాపు 160 ఎకరాల భూములు సేకరించారు. 2023లో ప్రధాని మోడీ వరంగల్ పర్యటన సందర్భంగా వ్యాగన్ల తయారీ పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ఇలా ఉండగానే కేంద్ర ప్రభుత్వం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సైతం మంజూరు చేసింది. రూ. 680 కోట్లతో చేపట్టే ప్రాజెక్టు కోసం ముందస్తుగా రూ. 66 కోట్లు విడుదల చేశారు. వ్యాగన్ల తయారీతోపాటు వందే భారత్, జర్మనీ టెక్నాలజీతో కూడిన లింక్ కోచ్‌లు ఇక్కడ తయారు చేయనున్నారు. 2025 ఆగస్టు నాటికి కోచ్ ఫ్యాక్టరీ ప్రారంభించేలా ప్రనులు చేపడుతున్నారు. దీని ద్వారా ప్రత్యక్షంగా 3 వేలు.. పరోక్షంగా ఐదు నుంచి 6 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించన ◌న్నాయి.

రైల్వే డివిజన్ కు పచ్చజెండా..

కాజీపేట రైల్వే జంక్షన్ కేంద్ర రైల్వేశాఖ తీసుకువచ్చిన అమృత్ భారత్ స్కీంకు ఎంపికైంది. దీని కింద స్టేషన్‌ను ఎయిర్‌పోర్ట్ తరహాలో హైఫైగా మార్చేందుకు 24.45 కోట్లు మంజూరు చేశారు. దీంతో ప్రస్తుతం ఉన్న రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి. ఇప్పటికే స్టేషన్ బ్యూటిఫికేషన్ వర్క్స్ మొదలయ్యాయి. ప్రస్తుత రైల్వే స్టేషన్ మెయిన్ బిల్డింగ్, ఎంట్రెన్స్, అత్యాధునిక ప్లాట్‌ఫారాలు, కంబైన్డ్ ఏసీ వెయిటింగ్ హాల్స్, టాయిలెట్లు, ఎస్కవేటర్లతో కొత్తరూపు సంతరించుకోనుంది. అంతేగాక.. కాజీపేట స్టేషన్‌కు కిలోమీటర్ దూరంలోని కోమటిపల్లి వద్ద రూ. 32 కోట్లతో చేపట్టిన భూగర్భ ట్రయల్ మార్గం దేశంలోనే రెండోదిగా చెప్తున్నారు. భూమిలో 354 మీటర్ల దూరం టన్నెల్ ఏర్పాటు చేశారు. దీంతో ఎలాంటి క్రాసింగ్ సమస్య లేకుండా పైన రైలు.. కింద రైలు వెళ్లేలా ప్రాజెక్టు రూపొందించారు. ఇందుకు సంబంధించి ట్రయల్ రన్ పూర్తయింది. మరోపక్క కాజీపేట రైల్వే స్టేషన్‌కు డివిజన్ హోదా ఇవ్వడానికి రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డివిజన్ ఏర్పాటుకు చర్యలు ప్రారంభించింది. డివిజన్ సరిహద్దులు నిర్ణయించి త్వరలోనే డీపీఆర్‌ను సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను రైల్వేశాఖ ఆదేశించింది.

అడవిలో అలజడి

- ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో భారీ ఎన్ కౌంటర్
- 10 మంది మావోయిస్టులు మృతి
- నక్సలైట్లకు మరో ఎదురు దెబ్బ
- పలు ఆయుధాలు స్వాధీనం

అక్షరదర్బార్, ఛత్తీస్‌గఢ్ : మావోయిస్టులకు మరో భారీ దెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావోయిస్టుల మరణించారు. ఒడిషా సరిహద్దు నుంచి శబరి నది దాటి రాష్ట్రంలోకి వస్తున్నారనే నిఘా వర్గాల సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ క్రమంలోనే సుక్మా జిల్లాలోని కుంటా– బెజ్జీ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్న ప్రాంతాన్ని డీఆర్‌జీ బలగాలు గుర్తించి చుట్టుముట్టాయి. దీంతో మావోయిస్టులు బలగాలపై కాల్పులు జరిపారు. ఎదురు కాల్పుల్లో 10 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని బస్తర్ రేంజ్ ఏజీ సుందర్‌రాజ్ వెల్లడించారు.

భారీగా ఆయుధ సామాగ్రి స్వాధీనం..

ఇప్పటివరకు మొత్తం 10 నక్సల్స్ మృతదేహాలు లభ్యమైనట్లు ఎస్పీ తెలిపారు. ఏకే 47, ఎస్ఎల్ఆర్ తోపాటు అనేక ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. సుక్మా జిల్లాలోని కొంటా, కిస్టారం ఏరియా కమిటీకి చెందిన నక్సలైట్ సభ్యులపై డీఆర్‌జీ, సీఆర్‌పీఎఫ్ బలగాలు నిఘాపెట్టి దాడులు చేస్తున్నాయన్నారు. సుక్మా జిల్లాలోని బెజ్జి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొరాజుగూడ, దంతేస్‌పురం, నాగారం, భండార్‌పదర్ గ్రామాల అటవీ కొండల్లో ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని, ఈ ఆపరేషన్ పూర్తయిన తర్వాత మొత్తం సమాచారం విడుదల చేస్తామని పోలీస్ అధికారులు తెలిపారు. ఇదిలాఉంటే.. గత నెలలో ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్ – దంతెవాడ సరిహద్దుల్లోని అటవీప్రాంతంలో 31 మంది మావోయిస్టులను భద్రతా దళాలు కాల్చి చంపిన విషయం తెలిసిందే. కాగా, భద్రతా దళాలు భారీ మొత్తంలో ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి.

బీఆర్ఎస్ కు షాక్..

- ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై హైకోర్టు కీలక తీర్పు
- స్పీకర్ నిర్ణయమే ఫైనల్ అంటూ వ్యాఖ్య..
- సింగిల్ బెంచ్ తీర్పును కొట్టివేసిన ధర్మాసనం

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో ఉత్కంఠరేపుతున్న పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసులో హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నాలుగు వారాల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలంటూ సింగిల్ బెంచ్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ కొట్టివేసింది. కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని, ఉప ఎన్నికలు వస్తాయని భావిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి షాక్ ఇచ్చింది. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం) పై అనర్హత విధించాలన కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానంద్ వేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారణ జరిపింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విషయంలో స్పీకర్‌దే తుది నిర్ణయం అని హైకోర్టు స్పష్టంచేసింది. స్పీకర్‌కు ఎలాంటి గడువు విధించలేమని తేల్చిచెప్పింది. స్పీకర్‌కు టైం బాండ్ లేదని, రీజనబుల్ టైంలో నిర్ణయం తీసుకోవాలని సూచించింది హైకోర్టు బెంచ్.

సింగరేణి భూమిలో నిర్మాణమైన అక్రమ భవనాలు

సింగరేణి భూమి అన్యాక్రాంతం

- మొక్కుబడిగా అధికారుల నోటీసులు
- హద్దులుపాతి చేతులు దులుపుకుంటున్న వైనం
- ఆక్రమిత భూముల్లో దర్జాగా భవనాలు
- ఆఫీసర్ల తీరుపై కార్మికవర్గంలో అనుమానాలు

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: నిరుపేదలు ఎవరైనా జీవనోపాధి కోసం రోడ్డు పక్కన చిన్నపాటి డబ్బా పెట్టుకుంటేనే ఆగమేఘాల మీద వచ్చి తమ ప్రతాపం చూపే సింగరేణి అధికారులు, సిబ్బంది అదే సింగరేణి భూమిని ఆక్రమించి దర్జాగా భవనాలు నిర్మించుకుంటే మాత్రం చూసీచూడనట్లు వ్యవహరిస్తుండం అనుమానాలకు తావిస్తోంది. తూతూమంత్రంగా హద్దు రాళ్ళు పాతి, ఆక్రమణదారులకు మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కబ్జాదారులు సింగరేణి భూమిని ఆక్రమించడమేగాక అందులో భవనాలు నిర్మించడం గమనార్హం. వీరిపై సింగరేణి అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడంపై కార్మికవర్గంలో సర్వత్ర చర్చ జరుగుతోంది.

విలువైన భూమి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నుండి సుభాష్ కాలనీ మీదుగా కేటీకే 1వ గని వరకు బొగ్గును రవాణా చేయడానికి సింగరేణి సంస్థ రెండు దశాబ్దాల కింద బీటీ రోడ్డు నిర్మించింది. ఈ రోడ్డుకు ఇరువైపులా సంస్థకు చెందిన విలువైన భూమి ఉంది. ఇక్కడ గజానికి రూ.30 వేల నుండి రూ.40 వేల వరకు ధర పలుకుతోంది. ఈ భూమిపై కన్నేసిన కొంతమంది ఆక్రమించుకొని పక్కా భవనాలు నిర్మించారు. హద్దు రాళ్ళు వేయించిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను తొలగించడంలో పూర్తిగా విఫలంచెందారు. సింగరేణి భూమిని కాపాడటానికి అవసరమైతే ఇనుప కంచె ఏర్పాటు చేయాలని యాజమాన్యం గతంలోనే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఏరియా అధికారులు మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలు బేఖాతర్ చేస్తున్నారు. కొందరు సెక్యూరిటీ అధికారులు, సిబ్బంది ఆక్రమణదారుల నుంచి అమామ్యాలు అందుకొని మిన్నకుండి పోతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ ఒక చోటనే కాకుండా భూపాలపల్లి ఏరియాలోని ఇతర ప్రాంతాల్లో మరి కొన్నిచోట్ల కూడా సింగరేణి భూమి అన్యాక్రాంతమైనట్లు సమాచారం.

మంత్రి వీడియోకాల్ వైరల్

- వివాదానికి దారి తీసిన కొండా మనుమరాలి బర్త్ డే పార్టీ
- అది రేవ్ పార్టీ కాదు.. ఫ్యామిలీ పార్టీ..
- సురేఖ కూతురు సుశ్మితా పటేల్ క్లారిటీ

అక్షరదర్బార్, వరంగల్: మంత్రి కొండా సురేఖ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. కొండా సురేఖ, ఓ మహిళ మధ్య జరిగిన సంభాషణ తాలూకు వీడియో ఒకటి నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇటీవలే మాజీ మంత్రి కేటీఆర్, నటుడు నాగార్జున ఫ్యామిలీ గురించి అభ్యంతరకర వ్యాఖ్యల నేపథ్యంలో ఆమె వార్తల్లో నిలిచారు. ఇప్పుడు సురేఖ మాట్లాడిన వీడియో కాల్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇంట్లో శుభకార్యం సందర్భంగా నిర్వహించిన మంత్రి చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. ఇన్‌స్టా లైవ్‌లో ఓ యువతితో సురేఖ మట్లాడుతూ... ఈ రోజు మా ఇంట్లో పండుగ ఉంది. బిర్యానీలు తెప్పిస్తున్నాం.. చిన్న పాప పేరుతోటి. మా టీమ్ టీమంతా కూడా ఇవాళ ఫుల్ ఎంజాయ్. బిర్యానీ ఉంటే బీర్ ఉంటది కదమ్మా పాపం. అఫీషియల్ సెలెబ్రేషన్ అంటే అఫీషియల్‌గా ఇచ్చేది. ఇక అన్ అఫీషియల్‌గా అంటే.. అన్నారు. బిర్యాని ఉన్నప్పుడు బీరు ఉంటుందని, ఎక్కువ డ్యాన్స్ చేస్తే వారికి మందు అంటూ వ్యాఖ్యానించారు.

అది రేవ్ పార్టీ కాదు.. ఫ్యామిలీ పార్టీ..

ఈ వీడియోపై మంత్రి సురేఖ కూతురు సుష్మిత పటేల్ స్పందించారు. ఈమేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అది రేవ్ పార్టీ కాదని, ఫ్యామిలీ పార్టీ అని క్లారిటీ ఇచ్చారు. తన కూతురు (కొండా సురేఖ మనవరాలు) బర్త్‌డే సందర్భంగా మా అమ్మ తన స్టాఫ్‌కు దావత్ ఇచ్చారని అన్నారు. పార్టీలో లిక్కర్ కూడా ఉందని తెలిపారు. ఇది ఫ్యామిలీ పార్టీ సెలబ్రేషన్స్ అని, ఇందులో ఎలాంటి అక్రమ పదార్థాలు లేవన్నారు. కొందరు కుట్రపూరితంగా చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

లైంగిక వేధింపులకు గురైతే షీటీంకు ఫిర్యాదు చేయండి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా

అక్షరదర్బార్, హన్మకొండ: మహిళలు ఎక్కడైనా లైంగిక వేధింపులకు గురవుతుంటే మౌనం పాటించకుండా ధైర్యంగా షీటీంకు ఫిర్యాదు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మహిళలు, విద్యార్థినులకు పిలుపునిచ్చారు. తెలంగాణ మహిళ రక్షణ విభాగం నూతనంగా రూపొందించిన వాల్‌పోస్టర్లను శుక్రవారం అవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. మహిళలు, బాలికల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, మహిళలపై లైంగిక దాడులకు పాల్పడినవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రధానంగా మహిళలు, బాలికలు..అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వుండాలని, మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని అన్నారు. మహిళల భద్రత కోసమే షీటీం లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలని సీపీ కోరారు. కార్యక్రమములో పరిపాలన విభాగం అదనపు డీసీపీలు రవి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, వరంగల్ షీటీం ఇన్స్‌స్పెక్టర్ సుజాతతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

రాహుల్ విమర్శిస్తే.. రేవంత్ రెడ్ కార్పెట్

- అదానీ అవినీతిపరుడంటూ రాష్ట్రంలో ఒప్పందాలా..
- కేటీఆర్ హాట్ కామెంట్స్

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణలో అదానీతో రేవంత్ రెడ్డి దందాను రాహుల్ గాంధీ సమర్థిస్తున్నారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. అదానీని విమర్శించే రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలకు మద్దతిస్తున్నారా? చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు పారిశ్రామికవేత్తలు ఎవరూ ఊరికే విరాళాలు ఇవ్వరని మహారాష్ట్ర ఎన్నికల సభల్లో రాహుల్ గాంధీ చెప్పారు. “నీకిది, నాకది” అని ఏదో పెద్దదే ఆశించి ఇస్తారని అన్నారు. మరీ ఇక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.100 కోట్లు అదానీ నుంచి విరాళం తీసుకుంది. రాహుల్ గాంధీకి తెలిసి తీసుకున్నారా? లేక తెలియకుండా తీసుకున్నారా? అని కేటీఆర్ ప్రశ్నించారు

కేటీఆర్విరాళం ఇచ్చినా తీసుకుంటాం..

అదానీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కౌంటర్ ఇచ్చారు. అలాగే ప్రధాని మోదీపైనా నిప్పులు చెరిగారు. స్కిల్ యూనివర్శిటీకి అదానీ నుంచి తెలంగాణ సర్కార్ రూ.100 కోట్లు తీసుకోవడం తప్పు కాదా అని కేటీఆర్ ప్రశ్నించడంపై మహేశ్ గౌడ్ స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి కేటీఆర్ విరాళం ఇచ్చినా తీసుకుంటామంటూ ఆయన చురకలు అంటించారు. అదానీకి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో ఇంచు భూమీ ఇవ్వలేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. నేరం రుజువైతే అదానీతో కాంగ్రెస్ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. అదానీ అరెస్టయితే ప్రధాని మోదీ రాజీనామా తప్పదని మహేష్కుమార్ గౌడ్ జోస్యం చెప్పారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలి

అధికారులకు కలెక్టర్ సత్యశారద దిశానిర్దేశం

అక్షరదర్బార్, వరంగల్ : మామునూరు ఎయిర్ పోర్టు, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు, ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం చేసేందుకు సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా అభివృద్ధిపై ప్రభుత్వం సీరియస్‌గా ఫ్టిసారించిందన్నారు. ముఖ్యంగా మామునూర్ ఎయిర్ పోర్ట్, మెగా టెక్స్‌టైల్ పార్కు, ఇన్నర్ రింగ్ రోడ్ పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రతి మంగళవారం క్షేత్రస్థాయిలో పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో సత్యపాల్‌రెడ్డి, తహసీల్దార్లు నాగేశ్వరరావు, ఇక్బాల్, రాజ్‌కుమార్, ఆర్అండ్‌బీ ఈఈ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, నేషనల్ హైవే అధికారి సల్మాన్ రాజ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శుక్రవారం
22.11.2024
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరి హత్య

- గొడ్డళ్లతో నరికి చంపిన మావోయిస్టులు
- మృతుల్లో ఒకరు పంచాయతీ కార్యదర్శి
- ములుగు జిల్లా పెనుగోలులో ఘటన
- వాజేడు మావోయిస్టు కమిటీ శాంత పేరుతో లేఖ

అక్షరదర్బార్, ములుగు: మావోయిస్టులు దారుణానికి పాల్పడ్డారు. పోలీసు ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరిని కత్తులతో పొడిచి హత్య చేశారు. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలులో గురువారం అర్ధరాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ ప్రాంతంలో వాజేడు మావోయిస్టు కమిటీ శాంత పేరుతో ఓ లేఖ వదిలివెళ్లారు. మృతులను పలుమార్లు హెచ్చరించినా తీరు మార్చుకోనందునే హత్య చేసినట్లు అందులో పేర్కొన్నారు. మృతులను ఉయిక రమేశ్, ఉయిక అర్జున్‌గా పోలీసులు గుర్తించారు. రమేశ్ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. వీరిద్దరి హత్యతో ఏజెన్సీలో మళ్లీ అలజడి నెలకొంది. ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మావోయిస్టుల దుశ్చర్యతో తెలంగాణ – ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. ఈ ఘటనకు పాల్పడిన వారు ఎవరై ఉంటారని ఆరా తీస్తున్నారు. మావోయిస్టులు నేరుగా పాల్గొన్నారా లేదా సానుభూతిపరులా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తిరుపతి రెడ్డి

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి

అక్షర దర్బార్,తొర్రూరు : ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి కోరారు. శుక్రవారం తొర్రూరు పీఏసీఎస్ సెంటర్ ను స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్ తో కలిసి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎస్.నిరంజన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, సొంటి రెడ్డి సంధ్యారాణి, సామ రామూర్తి, మార్కెట్ సూపర్వైజర్ రమేష్, సెంటర్ ఇన్చార్జి ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, ధర్మారపు మహేందర్, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నిధుల కొరతతో గ్రామాల్లో కొరవడిన పాలన

కాంగ్రెస్ పాలనలో కష్టాల్లో గ్రామ పంచాయతీలు

హరిపిరాల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండా వెంకన్న

అక్షర దర్బార్,తొర్రూరు : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గ్రామపంచాయతీలకు నిధుల కొరత ఏర్పడిందని హరిపిరాల గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండా వెంకన్న ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. పంచాయతీలకు నిధులు లేక కార్యదర్శులు పెట్టుబడులు పెట్టి రోడ్డుమీద పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. దొంగ హామీలతో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామ పంచాయతీలకు నిధులు సర్దుబాటు చేయాలని సూచించారు. గత బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి రాలేదని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురళి, మాజీ వార్డు సభ్యులు తోట మురళి, వల్లపు ఐలోను, పిఎసిఎస్ డైరెక్టర్ లింగయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు ఎస్కే పాషా, సురేష్, రమేష్, ఉపేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహానికి మంటలు



అక్షర దర్బార్,మహాదేవపూర్ : మండలంలోని అంబటిపల్లి అమరేశ్వర స్వామి ఆలయంలో ఉన్న హనుమాన్ విగ్రహానికి గురువారం సాయంత్రం మంటలంటుకున్నాయి. గురువారం మధ్యాహ్నం శాంతి పూజలు జరిగాయని ఆ తర్వాత పూజారి బయటికి వెళ్లిపోగా సాయంత్రం సమయంలో గ్రామస్తులు చూసి పూజారికి ఫోన్ చేసి ఆలయంలో మంటలు అంటుకున్నాయని తెలుపగా పూజారి వెంటనే వచ్చి మంటలను ఆర్పివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా ఈ మంటలు అనుకోకుండా విగ్రహానికి అంటుకున్నాయా లేదా ఎవరైనా దుండగులు చేసిన పనా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా హనుమాన్ విగ్రహానికి మంటలు అంటుకోవడం గ్రామానికి అరిష్టమని గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ విషయమై మహాదేవపూర్ పోలీసులకు గ్రామస్తులు ఫిర్యాదు చేయగా శుక్రవారం కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మహాదేవపూర్ సిఐ రామచంద్ర రావు, ఎస్సై పవన్ కుమార్ ఘటనా స్థలానికి వెళ్లి దర్యాప్తు చేపట్టారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ఎస్సై ప్రమోద్ కుమార్

మాట్లాడుతున్న ఎస్సై ప్రమోద్ కుమార్

అక్షర దర్బార్,శాయంపేట: విద్యార్థులు మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలని శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్ సూచించారు. శాయంపేట మండలం పత్తిపాక జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో హెచ్ఎం మాధవి అధ్యక్షతన జరిగిన సమావేశానికి శాయంపేట ఎస్సై ప్రమోద్ కుమార్, ఎంఈవో భిక్షపతి హాజరై ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలని, చదువే లక్ష్యంగా ఎంచుకొని, భవిష్యత్తుకి బాటలు వేసుకోవాలన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు అన్ని పాఠశాలలో ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేస్తున్నామని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ భిక్షపతి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, కీరణ్మయి, విజయ,రఘు, విజయ్ కుమార్, కమలాకర్ పాల్గొన్నారు.

వధూవరులకు మొలుగూరి ఆశీర్వాదాలు



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో లలిత కన్వెన్షన్ హాల్ లో శుక్రవారం ఏఎంసీ మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు బొజ్జం రజిత–రమేష్(క్రాంతి) ల కనిష్ట పుత్రుడు శ్రీకాంత్–స్పందన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి భిక్షపతి. ఆయనతో పాటు పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సతీష్ ను పరామర్శిస్తున్న మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్

బాధితుడికి పరామర్శ

అక్షర దర్బార్, కాటారం: ఇటీవల ప్రమాదంలో గాయపడిన యువకుడిని కాటారం మాజీ ఎంపిటిసి తోట జనార్దన్ పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. కాటారం గ్రామ పంచాయతీలోని గారెపల్లి రజక వాడకు చెందిన పున్నం సతీష్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ క్రమంలో శుక్రవారం సతీష్ ఇంటికి తోట జనార్దన్ వెళ్లి పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. తోట జనార్దన్ వెంట నాయకులు పసుల శంకర్, ఇప్ప లపల్లి దేవేందర్, పైడాకుల మహేందర్, మానెం రాజబాబు, పున్నం మహేష్, రాహుల్ తదితరులు ఉన్నారు.

డీఈఓను కలిసిన పీఆర్టీయూ నాయకులు

మహబూబాబాద్, అక్షర దర్బార్ : మహబూబాబాద్ డీఈవోగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎ.రవీందర్ రెడ్డిని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ నాయకులు విద్యారంగ సమస్యలపై చర్చించారు. ఉన్నత పాఠశాలలో ప్రధాన సబ్జెక్టులకు సరిపడా ఉపాధ్యాయులను కేటాయించాలని, కేజీబీవీ పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయుల కొరత ఉందని అన్నారు. ఏఏపీసీ అకౌంట్లో నేటికి స్కావెంజర్ల నిధులు జమ కాలేదని అన్నారు. అనంతరం డీఈఓను సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి, ఏఐఎఫ్టీఓ ఉపాధ్యక్షుడు బి.గీత, మండల అధ్యక్ష, కార్యదర్శులు భూక్యా రాంజీ నాయక్, కాప రబోయిన సుజాత, వై.ఉమాదేవి, మోహన్ నాయక్, కౌసల్య, నాగరాజు, రవిచంద్ర, విజయ్, రామారావు, ఇస్లావత్ శ్రీను, శంకర్ పాల్గొన్నారు.

వైభవంగా పడిపూజ

- అయ్యప్ప నామ స్మరణతో మార్మోగిన ఆలయ పరిసర ప్రాంతం..
- తొమ్మిదో రోజుకు చేరుకున్న మహా అన్నప్రసాద కార్యక్రమం
- 890కి చేరిన అయ్యప్పస్వామి మాలధారణ సంఖ్య

అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయంలో మహాదివ్య పడిపూజ వైభవంగా జరిగింది. శ్రీ ధర్మశాస్త్త అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ కమిటీ అధ్యక్షుడు సైఫా సురేష్ అధ్యక్షతన నిర్వహిస్తున్న 24వ మండల పూజల మహోత్సవాలలో భాగంగా శుక్రవారం పడిపూజ కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా మంత్రో మంత్రోచ్ఛారణతో నిర్వహించగా పడిపూజ,అన్నదాతలుగా అడ్డగట్ల పద్మ చంద్రమౌళి,బాదం అనిల్ లు ఉన్నారు. ముందుగా దేవాలయంలోని మూలవిరాట్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా కలశ పూజ చేపట్టారు.అనంతరం పడిపూజలో పుష్పాభిషేఖం చేపట్టారు.అలాగే అయ్యప్పస్వామి వివిధ రకాల అభిషేకాలు చేపట్టగా అక్కడికి వచ్చిన మాలాదారులు,భక్తులు భక్తిశ్రద్ధలతో తిలకించారు. భజన బృందం చేపట్టిన అయ్యప్పస్వామి సంకీర్తనలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి నామస్మరణతో అయ్యప్పస్వామి దేవాలయ పరిసర ప్రాంతాలు మారు మ్రోగింది.

తొమ్మిదో రోజుకు..

24వ మండల పూజ మహోత్సవాలలో భాగంగా శుక్రవారం నాటికి మహా అన్నప్రసాద కార్యక్రమం కార్యక్రమం తొమ్మిది రోజుకు చేరుకున్నది. అన్నదాతలు అడ్డగట్ల పద్మ చంద్రమౌళి,బాదం అనిల్ లు ఉన్నారు. 890కి చేరిన అయ్యప్పస్వామి మాలధారణ సంఖ్య. శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. శుక్రవారం నాటికి దేవాలయంలో అయ్యప్ప దీక్ష తీసుకున్న వారి సంఖ్య 890 కి చేరుకున్నదని శ్రీ ధర్మశాస్త్త అయ్యప్ప స్వామి సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సింగిరికొండ మాధవ శంకర్ తెలిపారు. కార్తీక మాసం పూర్తయ్యలోపు మరో 500 మంది భక్తులు అయ్యప్ప దీక్ష తీసుకుని అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా,ఉపాధ్యక్షులుగా ఇరుకు కోటేశ్వర రావు,పబ్బా రమేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా,శ్రీరాముల శంకరయ్య,చకిలం కృష్ణమూర్తి,తక్కలపల్లి యుగంధర్ రావు,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలుగా బొద్దుల దివాకర్,వజినపెల్లి శ్రీనివాస్,సహాయ కోశాధికారి అనంతుల రామనారాయణ,ముఖ్య సలహాదారులుగా దేవునూరి అంజయ్య, మాదారపు చంద్రశేఖర్, వంగేటి గోవర్ధన్,శ్రీరాముల ఈశ్వరయ్య,దోమకుంట్ల నందయ్య, దుబ్బా రమేష్,బాల్నే సర్వేశం,చింతల నిరంజన్,చిలువేరు వెంకటారాజం, మిడిదొడ్డి బాబురావు,భూపతి లక్ష్మీనారాయణలు, గురుస్వాములు బొట్ల నాగరాజు,యాదగిరి,భరత్,ప్రచార కమిటీ బాధ్యులు భీరం నాగిరెడ్డి,రాజేంద్రప్రసాద్ రెడ్డి,సుంకరి సంతోష్ రెడ్డి,ఆలయ సిబ్బంది రాము తదితరులు పాల్గొన్నారు.

చెకుముకిలో జిల్లా స్థాయికి ఎంపిక...

అక్షర దర్బార్, కేసముద్రం : మండలంలోని శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు చెకుముకిలో జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. శుక్రవారం పాఠశాలలో జిల్లా స్థాయికి ఎంపికైన హర్సియా, ఓం సాయి, లోకేష్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ..జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి మండల స్థాయి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికవడమే కాకుండా జిల్లాలోనే పాఠశాలకు చెందిన విద్యార్థులు 33/40 మార్కులతో ప్రథమ స్థానంలో ఉండటం హర్షనీయమన్నారు. సైన్సు ఉపాధ్యాయులు హఫీజ్ పాషా,సుభాష్ ను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్ పాల్గొన్నారు.

దామరకుంట గ్రామ కమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, కాటారం: కాటారం డివిజన్ యాదవ సంఘం హడహా క్ కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండల దామరకుంట గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా మొగిలి లచ్చయ్య యాదవ్, అధ్యక్షుడిగా ముద్దంరాజుకుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడిగా సిద్ది చిన్న గట్టయ్య యాదవ్,ప్రధాన కార్యదర్శిగా ముద్దం రమేష్ యాదవ్, కోశాధికారిగా సిద్ది పెద్దగట్టయ్య యాదవ్,సహాయ కార్యదర్శిగా బోయిన సమ్మయ్య యాదవ్,ప్రచార కార్యదర్శిగా ఇరవేని ఓదన్న యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ హడహాక్ కమిటీ సభ్యులు గడ్డం చంద్రయ్య యాదవ్, అబ్బినేని ఐలయ్య యాదవ్,గడవేని దేవేందర్ యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్, సంతోష్ యాదవ్ పాల్గొన్నారు.

ఇసుక రవాణాకు బ్రేక్

అడ్డుకున్న ఇరిగేషన్ అధికారులు

అక్షర దర్బార్ ఎఫెక్ట్

అక్షర దర్బార్, మహాదేవపూర్: ఇష్టారాజ్యం, తగ్గేదేలే అన్న శీర్షికలతో అక్షర దర్బార్ లో వెలువడిన కథనాలకు ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించారు. ఎట్టకేలకు తమ ఆధీనంలో ఉన్న భూమిలో నుండి ఇసుక లారీల రవాణాను అడ్డుకున్నారు. దీంతో ఇసుక క్వారీ కాంట్రాక్టర్ పై ఆ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనన్న చర్చ జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ ఇసుక కింగుగా పేరుగాంచిన కాంట్రాక్టర్ ఇదే రహదారి నుండి లారీలను రవాణా చేస్తాను అని పట్టుబడుతున్నట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. చిన్నచిన్న రైతు కూలీలను రైతులను సైతం అడ్డగించి నాన్న ఇబ్బందులకు గురిచేసే ఇరిగేషన్ శాఖ అధికారులు ఈ క్వారీ కాంట్రాక్టర్ పై ఎలా వ్యవహరిస్తారో చూడాల్సి ఉంది.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

అన్న ప్రసాద వితరణ చేసిన కౌన్సిలర్ పూర్ణ చారి

అక్షర దర్బార్, పరకాల : పరకాల హరిహర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రంలో మహా అన్న ప్రసాద వితరణ పరకాల 9వ వార్డ్ కౌన్సిలర్, ఓబీసీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి పూర్ణ చారి తొలి అన్న ప్రసాద వితరణ అయ్యప్ప స్వాములకు చేశారు. అయ్యప్ప స్వామికి ఆలయ అర్చకులు గురు స్వామి మాణిక్యం బాపూరావు ఆధ్వర్యంలో అభిషేకం చేశారు. 150 మంది అయ్యప్ప స్వాములు ఈ మహా అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, పరకాల బిజెపి కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ కాళి ప్రసాద్ రావు, ఆలయ గురుస్వాములు దేశపతి, దంచనాల రాజు, గోపీనాథ్, ఏదుల రమేష్, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

అక్షర దర్బార్,కాటారం:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని దేవరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్,పరీక్ష ప్యాడ్లులను స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గద్దె సమ్మిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ రావు ,గద్దె సమ్మిరెడ్డి , వంశవర్ధన్ రావు, స్వయంకృషి ఫౌండేషన్ చైర్మన్ కొట్టె సతీష్ మాట్లాడుతూ.. 10వ తరగతి విద్యార్థులు స్టడీ మెటీరియల్ సరిగా వినియోగించుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు గుడిపాటి రమేష్ రెడ్డి , కామిడి వెంకట్ రెడ్డి, కామిడి శ్రీను , అనంతుల శ్రీను , మిర్యాల శ్రీను , దావా రాజిరెడ్డి , కాల్వ పెల్లి బుచ్చయ్య , దోమ భాస్కర్ , గద్దె దేవేందర్ , పాఠశాల స్టాఫ్ , స్వయంకృషి సభ్యులు సుమన్ , అఖిల్ ,సాయి ,రవి మరియు వేణు పాల్గొన్నారు

డేటాఎంట్రీపై శిక్షణ

అక్షర దర్బార్,మహాదేవపూర్ : కులగణన సర్వే ను ఆన్ లైన్ లో నమోదు చేయడానికి మహాదేవపూర్, పలిమెల మండలాల కంప్యూటర్ ఆపరేటర్లకు, ఎన్యుమరేటర్లకు, మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎంపీ ఎస్ఓ శివకృష్ణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆపరేటర్ డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు నమోదు కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మహాదేవపూర్ పలుమెల ఎంపీడీవోలు వెంకటేశ్వర్లు, నల్లగొండ శ్రీనివాస్, ఎంపీ ఓ ప్రసాద్, తాసిల్దార్ ఎస్ డి సర్వర్ పాల్గొన్నారు.

పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

అక్షర దర్బార్, కాటారం: కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన రైతు మాచెర్ల సదానందం పత్తి చేనులో నాథ్ బయో-జీన్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రాణా-900 BG-2 పత్తి రకంపై రైతులతో పంట ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి మేనేజర్ నాంపల్లి తిరుపతి గారు మాట్లాడుతూ రాణా-900 BG-2 హైబ్రిడ్ పత్తి గులాబీ రంగు పురుగు మరియు రసం పీల్చే పురుగులను సమర్థవంతంగా తట్టుకొని పంట కాపుకు వస్తుందన్నారు. ఈ పత్తి పంట వేస్తే రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొంది లాభాలు పొందవచ్చని

పేర్కొన్నారు.కార్యక్రమంలో కంపెనీ డిస్ట్రిబ్యూటర్ బొమ్మ సమ్మిరెడ్డి,డీలర్లు తోట కోటేశ్వర్,నిడిగొండ చెన్నకేశవ్, జాడి శ్రీధర్, కంపెనీ ప్రతినిధులు ఇప్పలపల్లి దేవేందర్, ఎన్ ఎఫ్ ఏ వెంకటేష్ లు పాల్గొన్నారు.

బాలాజీ లో ఘనంగా ఎన్సీసీ డే

అక్షర దర్బార్, నర్సంపేట : లక్నేపల్లి బాలాజీ టెక్నో స్కూల్లో ఎన్ సీసీ డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేడెట్లు ట్రీ ప్లానిటేషన్ నిర్వహించారు. ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్రప్రసాద్ మొక్కలు నాటిన కాడెట్స్ ని అభినందించారు. కార్యక్రమంలో ఎన్సీసీ థర్డ్ ఆఫీసర్ ఎండీ. రియాజుద్దీన్, కేడెట్స్ పాల్గొన్నారు.